# క్విక్ టుడే

RNI NO : TELTEL/2023/86487

# QUICK TODAY

శుక్రవారం 6 సెప్టెంబర్ 2024

quicktodaynews.com








## మట్టి గణపతిని పూజిద్దాం..

# పర్యావరణ హితంగా జీవిద్దాం

**జలవనరుల పరిరక్షణకు కృషిచేద్దాం..**

**పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత**

**అన్నమాచార్య కళాశాలలోని మట్టి గణపతిలని తయారుచేసిన సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు**









**రాజంపేట, సెప్టెంబర్ 5 (క్విక్ టుడే న్యూస్):** మట్టితో చేసిన గణపతిని పూజించుదాం పర్యావరణ హితంగా జీవించుదాం అని అన్నమాచార్య కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఎంవి డాక్టర్ నారాయణ పేర్కొన్నారు. గురువారం కళాశాలలోని సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల చేత మట్టి వినాయక ప్రతిమలు తయారు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నారాయణ మాట్లాడుతూ...ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో, కృత్రిమ రసాయనాలతో చేసిన విగ్రహాలను వాడడం వలన భూ కాలుష్యం, నీటి కాలుష్యం పెరిగి పోతాయని తెలిపారు. కాలుష్య ప్రభావం ప్రాణులపై పడే అవకాశం ఉందని తెలిపారు. కాలుష్యం పెరిగిపోతే మనుషుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆయన తెలిపారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలు, సహజ రంగులతో చేసిన విగ్రహాలను వాడడం వలన పర్యావరణానికి ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆయన తెలిపారు. ఈ వినాయక చవితికి మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. అలాగే సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టీ. నరేష్ కుమార్ మాట్లాడుతూ...పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో, భారీ లోహాల రంగులతో ఉన్న గణపతి బొమ్మలు వాడకం హానికరమని, మన వాతావరణాన్ని కలుషితం చేస్తాయని పేర్కొన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని మట్టితో ఉన్న గణపతి బొమ్మలు పూచించాలని హితవు పలికారు. జలవనరులను కాపాడుకోవాలి అని కోరారు. మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం.. అనే నినాదంతో ప్రతి ఒక్క విద్యార్థి ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్ఎంవి నారాయణ, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి టి నరేష్ కుమార్, రఘునాథ్ రెడ్డి, కిషోర్,శ్రీనివాసులు,గౌతమీ,అశ్రఫ్ అలీ, అనీఫ్ , వెంకట వరప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటితరం విద్యార్థులకు

# మరో రామానుజన్..



**గణిత ఉపాధ్యాయుడు ఎస్.మురళీధర్**

**గణిత బోధన వివిధ పద్ధతుల్లో**

**విద్యార్థులకు సులభంగా అందించేందుకు కృషి.**

**గణిత బోధనతో పాటు సామాజిక సేవ**

*హన్మకొండ జిల్లా శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామం లో జన్మించి, ఒక వ్యవసాయ కుటుంబంలో పుట్టిన సుతారి మురళీధర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి 1984 86 లో హనుమకొండలో ఎల్బీ కళాశాల లో ఇంటర్ సీకేఎం కళాశాలలో డిగ్రీ బీఎస్సీ ఉత్తీర్ణత సాధించారు. 19992లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఎడ్ పూర్తి చేశారు. 1996లో రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగ అర్హత పరీక్షలో ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారు. ఆత్మకూరు మండలం తక్కల్లపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధుల్లో చేరారు. 2011లో స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పై చిన్న పెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.*

**హన్మకొండ, సెప్టెంబర్ 5 (క్విక్ టుడే న్యూస్):** దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది. అందుకే సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యత తో కూడుకుంది. అందరిలాగే విద్యాబోధనకే పరిమితమైతే ప్రత్యేకత ఏముంటుందని, ఉద్యోగ విధులతో పాటు సమాజ ఉన్నతికి తన వంతు కృషి చేస్తున్నాడు ఓ ఆదర్శమైన ఉపాధ్యాయుడు. విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే అభివృద్ధి మేరకు సామాజిక అంశాలపై రచనలు చేస్తున్నారు. చిన్న పెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు విద్యార్థుల కోసం నీతి కథలు గీతాలు రచిస్తూ ఆర్థికంగా నిలుస్తున్నారు.

**విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా...**

విద్యార్థులకు తనదైన శైలిలో విద్యార్థులకు గణితాన్ని బోధిస్తూ, వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడమే తన కర్తవ్యంగా, మారుతున్న సమాజంలో విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు ఉండాలి, విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి విద్యార్థులకు ఆటపాటల ద్వారా పాఠాలు బోధిస్తే అవి ఎప్పటికీ గుర్తుండిపోతాయి.

**పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి...**

ఆత్మకూరు మండలం తక్కెళ్ళపాడు లో 1996 వరకు కూడా ప్రభుత్వ పాఠశాల లేదు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఎంతో క్షమించారు. తెలుగు గణితం ఇంగ్లీష్ సబ్జెక్టులు బోధిస్తూనే ఆటపాటలతో కూడిన విద్యను అందించారు పచ్చదనం పరిశుభ్రత అంశాలపై రాష్ట్ర స్థాయిలో జరిగిన వకృత్వ పోటీల్లో విద్యార్థి బింగి రాజేందర్ ప్రతిభ కనబరిచినందుకుగాను విద్యార్థికి బంగారు పతకం, గైడ్ టీచరుగా ప్రశంసా పత్రాన్ని అప్పటి కలెక్టర్ షాలినీ మిశ్రా చేతుల మీదుగా అందుకున్నారు.

**సంపూర్ణ అక్షరాస్యత గ్రామంగా...**



1998లో తక్కెళ్ళపాడు లో మురళీధర్ 10 మహిళా సంఘాలలోని 150 మంది మహిళలకు ప్రత్యేక శ్రద్ధతో చదువు చెప్పారు. సంపూర్ణ అక్షరాస్యత గ్రామంగా ప్రభుత్వం ప్రకటించింది. విధులను నిర్వహించారు. ప్రగతి యువజన బాలల సంఘాలను ఏర్పరిచి వారిలో దేశభక్తి భావాన్ని పెంపొందించారు. వివిధ పాఠశాలల్లో ప్రజల భాగస్వామ్యంతో రూ.1.2 లక్షల విరాళాలు సేకరించి పాఠశాలను అభివృద్ధి చేరిచారు. ఉపాధ్యాయుడంటే తరగతి గదికే పరిమితం కాదని...చదువు ఒకటే గొప్ప కామాజిక బాధ్యత అని, అక్షరజ్ఞానం పంచడానికి అవసరమైన అన్ని చైతన్యాలను తనలో విముచుకున్న" ఉత్తమ ఉపాధ్యాయుడు సుతారి మురళీధర్ "

**ఆలోచనలు రేకెత్తించేదే గణితం...**

ప్రతి విద్యార్థికి ఆలోచనలు రేకెత్తించేది గణితం ఒక్కటేనని, గణితం వైపు ఆకర్షణ కలిగిస్తే సగటు విద్యార్థి విశ్వవిద్యాధిత సామాజిక వనరుగా రూపుదిద్దుకుంటాడని గణిత ఉపాధ్యాయుడు అన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి ప్రతిభవంతులుగా మారటంలో గణితం ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు.

**ప్రముఖుల ప్రశంసలు అందుకున్న రచయిత మురళీధర్...**

మురళీధర్ ఓ పైపు గణిత పాటలు బోధిస్తూనే అనేక రచనలు గావించారు ఆయన రాసిన పాటే ఆధారం అనే పుస్తకాన్ని చూసి అప్పటి డిఇఓ లు మధుసూదన్ సత్యనారాయణరెడ్డి ప్రశంసించారు. అనేక కథలు కథానికలు దేశభక్తి గీతాలు పర్యావరణ గీతాలు నీతి పద్యాలు సంభాషణలు ఆత్మకథలు నాటికలు కవితలు రాశారు. ఈనాడులో వచ్చే హాయ్ బుజ్జిలో 20 కథలు ముద్రితమయ్యాయి. స్నేహభావము పరిసరాలపై అవగాహన ఐకమత్యం జీవ కారణ్యం వంటి అంశాలపై ఆయన రచనలు ఉంటాయి. ఆయన రాసిన 20 గీతాలతో బడి పాటలు -1 పుస్తకం ముద్రితమైంది. సాంఘిక సంక్షేమ గురుకుల నవోదయ పోటీ పరీక్షల కోసం టీచర్ గైడ్ ను రాశారు. ఆయన రాసిన రాతలకు చేసిన సేవ సామాజిక సేవలకు ఎన్నో గొప్ప పురస్కారాలు అందుకున్నారు.

**మంత్రి సీతక్క చేతుల మీదుగా పుస్తకావిష్కరణ...**

ములుగు మండలం పత్తిపల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సుతారి మురళీధర్ రూపొందించిన" హైలైట్స్ ఆఫ్ హై స్కూల్ మేథమెటిక్స్" పుస్తకాన్ని మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ మేడిపల్లి అధ్యక్షుడిగా వేముల కేశవ నాదం గౌడ్ ఎన్నిక

**మేడిపల్లి, సెప్టెంబర్ 5 (క్విక్ టుడే న్యూస్) :** సమాజ సేవే లక్ష్యంగా ఏర్పడిన లయన్స్ క్లబ్ ఆఫ్ మేడిపల్లి అధ్యక్షులుగా వేముల కేశవ నాదం గౌడ్ ఎన్నికయ్యారు. గురువారం పీర్జాదిగూడలో నూతన క్లబ్ విస్తరణ చైర్మన్ లయన్ మర్యాల అశోక్, ఎంజెఎఫ్ కో విస్తరణ చైర్మన్ వై. సంజీవరెడ్డి, గైడింగ్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్, లయన్ జి. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులుగా దాస నరసయ్య, వై. శారద గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పల్లె బాలరాజ్ గౌడ్, కోశాధికారిగా మరియాల సందీప్, సంయుక్త కార్యదర్శిగా వెంకటేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మేడిపల్లి ఆధ్వర్యంలో టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులను జర్నలిస్టులను సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.- టీచర్స్ డే సందర్భంగా.. రిటైర్డ్ టీచర్స్, జర్నలిస్టులకు ఘన సన్మానం టీచర్స్ డే సందర్భంగా. లయన్స్ క్లబ్ ఆఫ్ మేడిపల్లి ఆధ్వర్యంలో రిటైర్డ్ టీచర్స్, జర్నలిస్టు, ఇతర సంఘ సేవకులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్లులయన్స్ క్లబ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

